# అనుబంధం 2

# మార్పు యొక్క మానవ చర్య

"దేవుని కృపను పొందడానికిగాను విధేయత అవసరమని అందరు అంగీకరిస్తారు. కనుపరచవలసిన విధేయత విషయంలో కొందరు ఏకీభవించరు. దీనికి పరిష్కారముందా? అవును, ఎట్టి విధేయత చూపాలో మనం బైబిలునే చెప్పనివ్వాలి."

ఒక పాపి క్రైస్తవుడు కావాలంటే ఎలాటి చర్యలు చేపట్టాలి? రక్షణను, దేవుని కృపను అతడు పొందాలంటే ఏమి చేయాలి?

ఒకడు క్రైస్తవుడు ఎలా కావాలో చెప్పే క్రొత్త నిబంధన ఆజ్ఞలను "చర్యలు" లేక "మెట్లు" అని పిలువవచ్చు. సువార్తకు కనుపరచే ఈ (రెస్పాన్స్) ప్రత్యుత్తరమే ఒక పాపి రక్షింపబడే దైవికమైన దేవుని పనిని పొందడానికి ఏర్పరచబడిన విధానమైయుంది. రక్షణ విధానంలో పాపి ఆశా భావం లేనివాడైయుండడు. మన రక్షణకు మూలమైయున్న దేవుడు వానిని రక్షించేది నిజమే అయ్యున్నా, పాపి దేవుని రక్షణను స్వీకరించి ఆ మార్గంలో అతడు నడువవలసియుంటుంది.

ఈ చర్యలయొక్క జాబితాను శ్రద్ధగా పఠించు. ప్రతి చర్యకు క్రింద చూపబడిన లేఖన భాగం జరిగించవలసిన చర్యను స్థిరపరచుతోంది. జాబితా ప్రకారం, క్రీస్తుయొక్క విమోచనను పొందడానికిగాను పదునాలుగు చర్యలు లేక వేరైన మెట్లు తీసికోవలసి వస్తుంది. ఈ పట్టీ రెండు భాగాలుగా విభజింపబడుతుంది – సాధారణమైన ప్రత్యుత్తరం, ప్రత్యేకమైన ప్రత్యుత్తరం అనేని. వాస్తవంగా, ప్రత్యుత్తరాలు కూడా ఒకదానితో ఒకటి కలుస్తాయి.

కొన్నిసార్లు ఒక వ్యక్తిని లేక ప్రత్యేకించిన ఒక మెట్టును వేరొక దానితో అర్థం చేసికొనేటప్పుడు దైవప్రేరేపితుడైన లేఖికుడు ఒక భాగాన్నే మొత్తానికి ప్రతిగా నిలిచేటట్టు ఉపయోగిస్తాడు. ఉదాహరణకు, "విశ్వాసము" రక్షణకు కావలసిన మానవ ప్రత్యుత్తరంగా ఉపయోగించబడింది. ఇది జరిగినప్పుడు, "విశ్వాసము" అనేదాన్ని అవసరమైయున్న మానవ విధేయతయొక్క సంగ్రహాన్ని సూచించడానికి ఉపయోగించాడు. ఒక కార్యము అలా ఉపయోగించబడినప్పుడు, పాపిచే తీసికొనవలసిన ఆ కార్యములన్నియు ఆ కార్యములో అలంకారంగా చేర్చబడతాయి. తక్కిన కార్యములు ఆ కార్యమందు గ్రహింపబడతాయి. ఒక కార్యమును ఈ విధంగా ఉపయోగించే లేఖన భాగాలను గమనించు.

## సాధారణమైన ప్రత్యుత్తరాలు

(1) **మనము క్రీస్తు నొద్దకు రావాలి.**

మత్తయి 11:28-30

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకురండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి."

ప్రకటన 22:17

"ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము."

(2) **మనలను మనం రక్షించుకోవాలి.**

అపొ. 2:40

"ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి – మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణపొందుడని వారిని హెచ్చరించెను."

(3) **మనం లోబడాలి.**

రోమా 6:17, 18

"మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము."

(4) **మనం వాక్యాన్ని అంగీకరించాలి.**

అపొ. 2:41

"కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి."

(5) **మనం వాక్యమందు నిలిచియుండాలి.**

యోహాను 8:31, 32

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు;

అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" చెప్పెను.

(6) **మనం పాపంవిషయమై చనిపోవాలి.**
రోమా 6:1, 2
"ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచి యుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?"

(7) **మనం నవీన స్వభావాన్ని ధరించుకోవాలి.**
కొలస్సీ. 3:10
"ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృజించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని యున్నారు."

## ప్రత్యేకింపబడిన ప్రత్యుత్తరాలు

(1) **మనం దేవుని వాక్యం వినాలి.**
అపొ. 18:8
"ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితో కూడ ప్రభువునందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి."

రోమా 10:17
"కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును."

**మనం ఏమి వింటున్నామో లక్ష్యముంచడంచే**
అపొ. 17:11
"వీరు థెస్సలొనీకలో ఉన్నవారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి."

1 థెస్స. 5:21
“సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి.”

**మనం ఎలా వింటున్నామో జాగ్రత్తపడుతూ**
మత్తయి 7:24
“కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును.”

మత్తయి 13:9
“చెవులుగలవాడు వినునుగాక.”

(2) **మనం విశ్వసించాలి.**
రోమా 5:1
“కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమధానము కలిగియుందము.”

**దేవునియందు**
హెబ్రీ. 11:6
“విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెనుగదా.”

**క్రీస్తునందు**
యోహాను 3:16
“దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచుప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.”

(3) **మనం మారుమనస్సు పొందాలి.**
అపొ. 11:18
“వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక – అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి.”

అపొ. 17:30.
“ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే

అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు."

2 పేతురు 3:9
"కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడైయున్నాడు."

(4) **మారుమనస్సు నొంది తిరగాలి.**
అపొ. 2:38
"పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు."

అపొ. 3:19
"**ప్రభువు** సముఖమునుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి."

(5) **మనం క్రీస్తును ఒప్పుకోవాలి.**
రోమా 10:10
"ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును."

1 యోహాను 4:15
"యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు."

(6) **మనం బాప్తిస్మం పొందాలి.**
అపొ. 22:16
"గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను."

1 పేతురు 3:21, 22
"దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది;

అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనసాక్షినిచ్చు ప్రత్యుత్తరమే. ఆయన పరలోకమునకు వెళ్లి దూతలమీదను అధికారుల మీదను శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు."

(7) **మనం దేవునికి ప్రార్థించాలి.**

అపొ. 2:21

"అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వారందరును రక్షణ పొందుదురు."

అపొ. 22:16

"గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను."